విచిత్ర యదార్థ గాథలు

# ఎగిరే క్రైస్తవ అర్చకుడు

ఇటలీలో జోసెఫ్ దేసా అనే క్రైస్తవ అర్చకుడు గాలిలో ఎగురుతూండగా అనేక సుప్రసిద్ధ వ్యక్తులు చూసినట్టు చరిత్రలో దాఖలాలు ఉన్నాయి. అతడు ఇటలీలో కాపర్టినో అనే ఊళ్ళో క్రీ శ. 1603లో జన్మించాడు అతడి ఈ అద్భుత శక్తి గురించి తెలుసుకుని అప్పటి పోప్ జూలై 10,1657 తేదిన అతణ్ని ఒసీమో మఠానికి పిలిపించాడు. అక్కడ జోసెఫ్ నేల నుంచి నాలుగు అడుగుల ఎత్తు ఎగిరి ముప్పై అడుగుల ఎత్తున్న బాదం చెట్టుపై వాలాడు.

మరొకసారి జోసెఫ్ చర్చి మధ్య నుంచి పక్షిలా ఎగిరి నలభై గజాల దూరంలో నున్న ఎత్తైన వేదికపై కూర్చున్నాడు. అలాగే మరొకసారి భక్తి పార-వశ్యంలో గాలిలో లేచి ఒలీవ్ చెట్టుపై వాలాడు. అక్కడ ఒక రెమ్మపై అరగంట సేపు కూర్చున్నాడు నిచ్చెన తెచ్చి అతణ్ని క్రిందకు దింప వలసి వచ్చింది

జోసెఫ్ దేసా ఎగురుతూండగా చూసిన వాళ్ళలో పదమూడవ పోప్ అర్బన్, సెవాయ్ రాకుమారి మేరి కార్డినాల్ ఫాక్చనెట్టి, కాస్టైల్‌కు చెందిన గ్రేట్ ఎడ్మిరల్, పేరు మోసిన డాక్టర్లు, సర్జన్లు, అనేక ఇతర ప్రముఖులు ఉన్నారు అతడి ఖ్యాతి విదేశాలకు కూడ వ్యాపించింది. స్పెన్ రాయబారి, అతడి భార్య అసీసిక వచ్చి జోసెఫ్ ఎగురుతూండగా తిలకించారు.

స్పెన్ రాయబారి తన అనుభవాన్ని ఈ విధంగా వివరించాడు. "మేము సాక్రెడ్ కాన్వెంట్ చర్చిలో ప్రవేశించగానే జోసెఫ్ మా తలలపై నుంచి ఎగురుతూ 12 గజాల దూరంలో ఉన్న ఒక శిలా-విగ్రహంపై వాలి అక్కడ కొద్దిసేపు ప్రార్థన చేసి, బిగ్గరగా అరిచి, మరల ఎగిరి నేలపై వాలాడు' రాయబారి భార్య మాత్రం ఈ సామును చూసి తెలివి తప్పింది. ఆమెకు ఔషధుల వాసన చూపించి తెలివి తెప్పించ వలసి వచ్చింది.

జోసెఫ్ బాల్యంలో జోళ్ళు కుట్టేపని నేర్చుకునే వాడు కాని పది హేడేళ్ళ వయస్సులో కాపుచిన్ మఠంలో శిక్షణార్థిగా చేరాడు. అతడి అయోగ్యతను చూసి అతన్ని మఠంనుంచి వెలి వేశారు ఐతే అతని అమితభక్తి, శ్రద్ధలతో ప్రభావితులయి, మరొక మఠాధిపతులు అతన్ని తమ మఠంలో చేర్చు-కున్నారు. జోసఫ్ మందమతి ఐనా శిక్షణ పూర్తి అయాక అతన్ని అర్చకుడిగా నియమించారు. అప్పుడే అతడు ఎగరడం మొదలెట్టి ఇటలీలో సంచలనం సృష్టించాడు.

నేపల్స్‌లో మతాధికార్లకు జోసెఫ్ ఉడ్డీన విన్యాసాలు మత వ్యతిరేకంగా కనిపించాయి. వారు అతణ్ని విచారణకు పిలిచారు. అసత్య మహాత్మ్యాల ప్రదర్శనలు చేసి ప్రజలను మోసగించాడని అతడిపై ...మోపారు ఐతే అతడి ... మోసం ఉంటేగా! అతణ్ని విడిచి పెట్టవలసి వచ్చింది. అప్పటికీ మతాధికార్లు జోసెఫ్‌ని ఈ 'ప్రదర్శనల అపకీర్తి'నుంచి కాపాడడానికి 1639లో అసీసికి బదిలీ చేశారు. ఐతే అక్కడ కూడా అతడి ఉత్పతన లీలలు చూడడానికి ప్రజలు పోగవ-సాగారు అతణ్ని ఈ సారి పియెట్రా రుబ్బియాకి బదిలీ చేశారు కాని అక్కడ కూడా అతడు ఎగిరే అర్చకుడిగా ప్రసిద్ధి పొందసాగాడు అతడి ప్రార్థనా సభల్లో దైవ ప్రార్థనకు మోకరిల్ల డానికి కూడా చోటు లేకుండా జనం గుమి కూడేవారు.

పోప్ అతణ్ని మరొకసారి ఫాసోమ్ బ్రోన్‌లో గల కాపుచిన్ గృహానికి బదిలీ చేశాడు. ఐతే అక్కడ కూడా అతడి ఉడ్డీన లీలలు కొనసాగడంతో అతణ్ని



ఓసిమో పట్టణానికి బదిలీ చేశారు. అక్కడ అతడు సెప్టెంబరు 18,1663 తేదిన పరమ పదించాడు.

జోసెఫ్ కనీసం నూరు సార్లైనా ఎగిరి ఉంటాడని నమ్మకమైన సాక్షులు రాసి పెట్టారు అతడు మొదటి సారిగా 1627లో క్రిస్టమస్ ముందు రాత్రి గ్రొటెల్లా చర్చిలో ఎగిరాడు గొర్రెకాపర్లు చర్చిలో పైపులు వాయిస్తూ ఉండగా అతడు భక్త్యావేశంతో ఒక కేక పెట్టి చర్చి మధ్యలో 120 అడుగుల మేర ఎగిరి ఎత్తైన వేదికపై వాలాడు అక్కడ 15 నిముషాలు ఉండి క్రిందకు దిగాడు. అతడు ఫోసోమ్ బ్రాన్‌లో ఒక గొర్రెపిల్లని భుజాన ఎత్తుకుని చెట్ల చివర వరకు ఎగిరాడు. అక్కడ భక్తితో రెండు గంటలసేపు మోకరిల్లి ఉన్నాడు. పలుసార్లు అతడు తన తోటి అర్చకుడిని పట్టుకుని గాలిలోకి లేచాడు. అసలీలో బాల్తసార్ రోసీ అనే మానసిక రోగిని రోగ నివారణ-కోసం జోసెఫ్ ముందుకు ... అతడు రోసి జుత్తు పట్టుకుని కేకవేసి రోసితో సహా గాలిలోకి లేచి 15 నిముషాలు ఉండి నేలపై దిగాడు ఐతే రోసి రోగవిముక్తి పొందింది లేంది తెలియదు.

జోసెఫ్ గాలిలో అరగంట వరకు మోకరిల్లి ఉండేవాడని చూసిన వారు పేర్కొన్నారు మత సమావేశాల్లో అతడు గాలిలోకి లేచి పోవడం వలన సమావేశానికి అంతరాయం కలిగేది కాబట్టి అతణ్ని ముఖ్య మత సభల్లో, వేడుకల్లో పాల్గొన నిచ్చే వారుకాదు. చిత్రమేమిటంటే చనిపోతూ కూడా జోసెఫ్ గాలిలోకి లేచాడు. ఫ్రాన్సెస్కో పియర్ పావలీ అనే శస్త్ర చికిత్సకుడు, గియాన్సింటో కారాసి అనే డాక్టరు అతడు చనిపోయేముందు చికిత్స చేస్తూ అతడు గాలిలోకి లేవడం గమనించారు పియర్ పావలీ ఈ విధంగా పేర్కొన్నాడు "జోసెఫ్ కుర్చీ నుంచి బెత్తెడు ఎత్తు లేవడం నేను గమనించాను అతణ్ని కూర్చో బెట్టడానికి ప్రయత్నించా కాని లాభం లేకపోయింది. నేనూ, డా. కారాసి మోకరిల్లి పరికించగా అతడు నిశ్చయంగా గాలిలో తేలు-తున్నట్టు తెలుసుకున్నాం అతడి పై మతాధికారి అతణ్ని సామాన్యం కమ్మని ఆదేశించగా అతడు నెమ్మదిగా కుర్చీలో కూలబడ్డాడు." జోసెఫ్ ఉత్పతన లీలలను. అతడి జీవిత కాలంలోనే చూసినవారు రాసి పెట్టి ఉంచారు. ఐతే అతడు ఎలా ఎగురగలిగే-వాడో ఎక్కడా సంజాయిషీ లేదు.

–పులిగడ్డ విశ్వనాధరావు